

వకుళాభరణం - రూపకం

తెప్పగా మఱ్ఱాకు మీద - తేలాడు వాడు
ఎప్పుడు లోకములెల్ల నేలేటి వాడు

మోత నీటిమడుగులో - ఈతగఱచినవాడు
పాతగిలే నూతిక్రింద - బాయనివాడు
మూతిదోసి పట్టి మంటి - ముద్దపెల్లగించు వాడు
రోతయైన పేగుల పే - రులు గలవాడు

కోడికూత నోరివాని - కుఱ్ఱతమ్ముడైన వాడు
బూడిద బూసిన వాని - బుద్ధులవాడు
మాడవన్నె తేడివెంట - మాయల బడినవాడు
దూడల నావులగాచి - దొరయైనవాడు

ఆకసాన బారేవూరి - అతివల మానములు
కాకు సేయువాడు తుర - గముపైవాడు
ఏకమై వేంకటగిరి - నిందిరా రమణి గూడి
యేకాలము బాయని - యెనలేని వాడు

ప్రళయ జల వలయంలో వటవత్రంపై తేలియాడుతున్న సర్వలోకాల నిత్య రక్షకుని దశావతార స్తోత్ర సంకీర్తనం ఇది.

మోతనీటి మడుగులో ఈత గఱచినవాడు : ప్రళయాంబుధిలో మీనమై సోమకాసురాహృతమైన శ్రుతులను తిరిగి తెచ్చిన మీనావతార శ్రీమహావిష్ణువు.

పాతగిలే నూతిక్రింద బాయనివాడు : కూర్మం (తాబేలు) పురాతనమైన నూతులలో నివ సిస్తుంది. క్షీర సాగరం పాత నూయిగా, ఆ తాబేలు కూర్మావతార విష్ణువుగా చిత్రితం.

మూతి దోసి పట్టి...
:- తన దంష్ట్రతో భూమీస్థలిని సముద్రంలో పతితం కాకుండా పైకెత్తి రక్షించిన వరాహావతార విష్ణువు.

రోతయైన పేగుల పేరులగలవాడు : - హిరణ్యకశిపుని గుండె చీల్చి, ప్రేవులు హారమాలిక లుగా అలంకరించుకొన్న నర సింహ విష్ణువు.

కోడికూత నోరివాని కుఱ్ఱ తమ్ముడైనవాడు :- అహల్యా వంచనకై కోడిలాకూసిన ఇంద్రు ని చిన్న తమ్ముడు వామనుడని వక్రోక్తి.

బూడిదబూసినవాని బుద్ధుల వాడు :- విభూతి రేఖలు దాల్చిన పరశురాముడు.

మాడవన్నె లేడివెంట మాయల బడినవాడు :- బంగారు లేడి వెంటబడిన శ్రీరామచంద్రు డు.

దూడల నావులగాచి దొరయైనవాడు :- గోపాలకుడైన బలరాముడు.

ఆకసాన బారేపూరి - కాకు సేయువాడు :- గొల్లకన్నెల మనోమానచోరుడైన గరుడాధి రూఢుడు - శ్రీకృష్ణుడు

తురగముపైవాడు :- గుఱ్ఱమెక్కి కూర్చున్నవాడు. కల్క్యవతారము. దశావతారములెత్తిన ఇ తడే శ్రీవేంకటగిరిపై ఇందిరాదేవితోకలసి శాశ్వతుడైన, అద్వితీయు డైన శ్రీమహావిష్ణువు.